
# భలే మంచి చౌకబేరము

## విజయలక్ష్మి మురళీధర్




"ఏమండీ, మిమ్మల్నే లేవండీ!"

ఉలిక్కిపడి లేచాడు చలపతి మంచి నిద్రలో లేపిన భార్యమీద విసుక్కుంటూ.

"ఏమిటే నీ గోల!"

"నాగోలేమిటే! ఊరు ఊరంతా గోలగా వుంటేనూ!

"ఏమయింది, ఏ నాయకుడినైనా టెర్రరిస్టులు చంపారా? మరో శివరాసన్ దొరికాడా?"

"ఛ.ఛ అలాంటి న్యూస్‌లన్నీ స్టేల్ అవుతాయి. అందరూ టీ.వి సీరియల్స్‌కి అప్లయ్ చేస్తున్నారండీ బాబూ!"

'!బావుంది ఈ వార్త చెప్పడానికా బంగారంలాంటి నిద్రపాడుచేసింది."

"ఇంకా అసలు వార్త చెప్పనిదే" పడుకుంటున్న భర్తని లేవనెత్తింది.

"మనంకూడా ఒకటి అప్లయి చేద్దామనీ!"

"మతిపోయిందా!" విడ్డూరంగా చూశాడు భార్యవైపు.

"నాకు తెలుసు మీరలాగే అంటారని! నాకు తెలియక అడుగుతానూ, మనమేం తీసిపోయామనీ! ఇంతవరకూ టీ.వి సీరియల్స్ తీశారుకాబట్టి ఆ ప్రొడ్యూసర్లకి పేరొచ్చింది. మనం తియ్యలేదు కాబట్టి ఇలా చెడాం. అంతే తేడా! ఈ వ్యాపారంలో లక్షలు సంపాదించచ్చుట!"

"అబ్బ! భాగ్యం. ఎంత చక్కటి మాట చెప్పావ్! అసలు నీ కెలా తెలుసు"

"ఎలా తెలుసేమిటండీ! మన కాలనీలోనూ, ఫ్లాట్స్‌లోనూ ఎవరింటికెళ్ళినా, తలుపులుకూడా పూర్తిగా [illegible]కుండా ముఖం బయటపెట్టి మాట్లాడుతుంటేనూ, అనుమానం వచ్చి తలుపుసందుల్లోంచి చూశా! ఇళ్ళనిండా పేపర్లు, టైప్‌రైటర్ల చప్పుళ్ళూ. అధోగతి అని ఓ చచ్చు సీరియల్ వస్తోంది చూడండి దానికి పార్ట్‌నర్‌గా వున్న రాధాకుమారి గారింటికి వెళ్ళి తిన్నగా అడిగేసాను. అందరిళ్ళలో ఈ హడావిడేమిటని! పాపం ఏ కళనుందో అన్నీ చెప్పేసింది. మొన్నటివరకు టీవీలో అనౌన్స్‌మెంట్ కూడా వచ్చింది. నేనే పట్టించుకోలేదు."

"అనౌన్సుమెంటువచ్చింది సరే. మనం ఎలా నిర్మాతలమవగలం?"

"నేనన్నీ కనుక్కొచ్చాగా! ఓ కథని పదమూడు భాగాలుగా విభజించి సినాప్సిస్. మొదటినాలుగు భాగాలకీ డైలాగ్స్ రాయాలి. వెయ్యి రూపాయల డిమాండ్ డ్రాఫ్టుతో సహా సబ్మిట్ చెయ్యాలి."

"వెయ్యి రూపాయలే!"

"ఈ మాత్రానికే అలా ఏడుస్తారేంటండీ! ఆ తరువాత లక్షలు సంపాదించాలంటే..."

"ఓహోహో! అర్థం అయింది. మీరింక నాలుగురోజులే టైముందేమో!"

"అందుకే లేచి రంగంలోకి దూకండి!"

"భాగ్యలక్ష్మీ. పెళ్ళిచూపుల్లో నిన్ను చూసినప్పుడు నీకింత బుర్రవుందని అనుకోలేదు."

"అవున్లేండి ఇప్పుడిలా అంటున్నారు కానీ, నేను ఇం[illegible]వాళ్ళతో వాళ్ళ షూటింగ్‌లకి వెళ్ళినప్పుడు, ఇంటినీ పిల్లలనీ అశ్రద్ధ చేస్తున్నావనీ ఎన్నెన్ని మాటలన్నారు?"

"అప్పుడేదో తెలియక అన్నాను. మూవీ ఫీల్డులో ఇంత ఎడ్యుకేట్ అయిపోతావని తెలుసుంటే ప్రతిరోజూ వెళ్ళమనేవాడిని." ఆమె బుంగమూతిని పట్టుకున్నాడు.

"సర్లెండి. ముందు మనకి ఓ మంచి కథ కావాలి. కథ అనేసరికి తప్పనిసరిగా ఓ రైటరు కావాలి."

"బాబోయ్. రైటర్లంటే బాగా డబ్బులు గుంజుతారేమో కదే"!

"అవన్నీ వట్టిమాటలు. ఏదో బాగా పేరున్నవారు డిమాండ్‌చేసి తీసుకుంటారు కానీ, మనకి అంతో ఇంతో పరిచయం ఉన్నవారిని పట్టాం అనుకోండి. మనం పడేసే టీనీళ్ళు చాలు. ఒకవేళ రెమ్యునరేషన్ గురించి మాట్లాడారనుకోండి స్నేహం అనే అస్త్రాన్ని వాడుకోవాలి. లేదా అప్రూవల్ వచ్చాక ఘనంగా ఇస్తాం అని తియ్యగా చెప్పాలి. కూలివాడికి రోజంతా పనిచేస్తేనయినా ఇవ్వాలిగానీ, రేపెప్పుడో తమ పేరు టీవీలో వస్తుందేమోనన్న ఆశతో పరిగెత్తుకొచ్చి రాత్రింపగళ్ళు కష్టపడి రాసే ఈ రైటర్స్‌కి ఏమీ ఇవ్వకపోయినా ఫరవాలేదు."

"భాగ్యం. అప్పుడే ప్రొడ్యూసర్ కళ వచ్చేసిందే నీకు."

"చాల్లెండి. మీరు పిల్లల్ని తయారుచేసి స్కూళ్ళకి పంపేయండి. నేను మన పక్కవీధిలో వున్న రైటరింటి కెడతాను.'




అంతే ఆ నిముషం నించీ, వారిద్దరికీ ఒక నిముషం కూడా తీరికుంటే ఒట్టు.

కొంపలు మునిగిపోతున్నట్లు కంగారుగా పరిగెత్తుకొచ్చింది భాగ్యలక్ష్మి. ఊళ్ళో వున్న పెద్దరైటర్లందరూ పదేసి స్క్రిప్టులు తయారు చేస్తూ బిజీగా వున్నారని.

ముందు నిరుత్సాహ పడినా చలపతికే బ్రహ్మాండమైన అయిడియా వచ్చింది లైబ్రరీకెళ్ళి వున్న నవలలన్నీ తీసుకురమ్మన్నాడు.

పిల్లల్ని తమ చుట్టాలింటికి పంపేసి

ఇద్దరూ నవలలు ముందేసుకు కూర్చున్నారు. అర్ధరాత్రిదాకా మూడు నవలలకంటే చదవలేక పోయారు.

"ఏవండీ, నాకేమిటో టెన్షన్‌గావుంది. నిద్రకూడా పట్టడంలేదు."

"అనవసరంగా పెట్టుకున్నా[illegible] ఈ గొడవ!"

"అలా అరవకండీ, కృషిలేకుండా ఏ పనీ సక్సెస్ అవదు."

"పోనీ ఓ పని చేద్దాం. ఎలాగూ ప్రొడ్యూసర్ బయోడేటా రాయాలిగా! రాసేద్దాం. ఓ పని అయిపోతుంది."

ఇద్దరూ లేచి కూర్చున్నాక ఓ పెద్ద డౌటు వచ్చింది.

"మనకేం క్వాలిఫికేషన్లున్నాయి?"

"మీరు మరీను. మనకంటే ఎక్కువ టీ.వీ ప్రోగ్రాంలని ఎవరైనా తిట్టిపోయగలరా? అదొక్క క్వాలిఫికేషనుచాలు. మీరెలాగూ కాలేజీ లెవెల్‌దాకా నాటకాలేశారు. నేను స్కూల్లో వేశాను. ఇంకాస్త ఏవయినా జోడించేద్దాం."

నిజానికి భాగ్యలక్ష్మి మూడో తరగతిలో ఉన్నప్పుడు లక్ష్మీదేవి పాత్రధారిణికి నాలుగు చేతులు కావల్సివస్తే వెనకాల కూర్చుని తన రెండు చేతులూ చూపించిన వ్యక్తి. కానీ ఆ సంగతి ఎవరికీ చెప్పదు.

మొత్తానికి ప్రొడ్యూసర్ల బయోడేటాని తయారు చేసుకున్నారు ఇద్దరూ.

పొద్దున్న లేచాక తట్టింది ఇద్దరికీ, ఎంత నవలలు చదివి సెలెక్టు చేసుకున్నా దాన్ని సంభాషణల రూపంలో పెట్టేందుకు ఓ రైటరంటూ కావాలని.

ఇద్దరూ మళ్ళీ తలలుపట్టుక్కూర్చున్నారు.

"భాగ్యం నువ్వెప్పుడూ తిట్టిపోస్తుంటావు చూడు ఆంధ్రరాజ్యం అనే పత్రికని, ఫొటోలూ, అడ్రసులూ తప్ప ఏవీ వుండవని. అందులో ఎవరివైనా రైటర్ల అడ్రసులు దొరుకుతాయేమో!"

చలపతి మాటలింకా పూర్తికాకుండానే పరుగెత్తికెళ్ళి ఆ మాగజైను తెచ్చేసింది భాగ్యలక్ష్మి.

సీరియల్స్ రాసే రైటర్లు ఎలాగూ దొరకరని తెలుసు. కవిత్వాలు వ్రాసేవారి పేర్లలో లోకల్‌వి నోట్‌చేసుకుని ఊరుమీద పడ్డారు ఇద్దరూ. తీరా తిరిగి తిరిగి వాళ్ళిళ్ళు పట్టుకుంటే వారుకూడా టీ.వీ స్క్రిప్టులు తయారుచేస్తున్నారని విని మొహామొహాలు చూసుకున్నారు. ఇక ఉత్తరాల పేజీలోని లోకల్ అడ్రసులు తీశారు. ఈ అబ్బాయెవరో బాగా రాస్తుంటాడు. చెయ్యి తిరిగివుంటుంది, అనుకుని అర్ధరాత్రికి అతనిల్లు పట్టుకుని తలుపుకొట్టారు. అతని తాత అనుకుంటా తలుపుతీశాడు.

"మీ మనవడితో టెలివిజన్ సీరియల్‌కి వ్రాయించుకోవాలని వచ్చామండీ..." వీళ్ళు అనీ అనకుండానే తన మనవడికి పట్టిన అదృష్టానికి కలిగిన ఆనందాన్ని తట్టుకోలేక ధభీమని అడ్డంగా పడ్డాడు గుమ్మంలోనే గుండాగి. ఇంట్లోవాళ్ళందరూ పరిగెత్తుకొస్తుంటే దడపుట్టి భాగ్యలక్ష్మి, చలపతిలు పరుగు లంకించుకున్నారు.

ఈ అబ్బాయెవరో బాగా రాస్తుంటాడు. చెయ్యి తిరిగివుంటుంది, అనుకుని అర్ధరాత్రికి అతనిల్లు పట్టుకుని తలుపుకొట్టారు. అతని తాత అనుకుంటా తలుపుతీశాడు.




ఆ షాకుతో ఏం చేస్తున్నారో తెలియక తెల్లారి మూడుదాకా రోడ్లమ్మట స్కూటరేసుకుని తిరిగారు. రెండుచోట్ల బీట్ కానిస్టేబుల్స్ ఆపారుకూడా.

వారిద్దరికీ ఏడుపు వచ్చేస్తోంది!

ఆ తరుణంలో సైలెంట్‌గా వున్న వాతావరణంలో, ఆ చీకట్లో, స్ట్రీట్ లైట్ ప్రక్కనున్న ఓ చెట్టుకింద ఓ మారుతీ వ్యాన్ ఆగివుండటం, ఆ వ్యాన్ చుట్టూ జనాలు మూగి ఉండటం కనిపించాయి.

"రండి బాబూ రండి టీవీ స్క్రిప్టులు, అన్ని కన్వెంట్ లెటర్స్, డీడీటోసహా, పదివేలు,. ఒక కాపి అయితె రెండువేలు..."

అక్కడ జరుగుతున్నది గ్రహించి ప్రాణం లేచొచ్చింది వారికి. తమ జేబుల్లోనూ, పర్సుల్లోనూ రెండువేలు ఉన్నందున ఒకే కాపీ కొన్నారు. సంబరంగా ఇంటికొచ్చారు.

తీరా ఇంటికొచ్చి చూస్తే ఆ స్క్రిప్టు రాత యమ ఘోరంగా వుంది. అందుకే గబగబ ఓ గుక్కెడు కాఫీ పోసుకుని టైపు చేయించుకోవడానికి బయలుదేరారు.

అక్కడ పేజీకి ఎనిమిది రూపాయలన్నాడు.

"ఏడి జిమ్మడా పేజీకి నాలుగేగా!"

"మీ ఇష్టం! అవతల నాకు ఇంకో నాలుగు స్క్రిప్టులు టైప్ కొట్టేవున్నాయి."

పళ్ళు నూరుకుంటూనే ఇచ్చారు టైపింగ్‌కి.

ఆ తరువాత ఎనిమిది కాపీలు జిరాక్స్ తీయించాలని వెళ్ళేసరికి ఆ షాపునిండా అన్నీ టీ.వి సీరియల్స్‌కి సంబంధించిన కాగితాలే నిండివున్నాయి. ఓ పది షాపులు తిరిగి లాభం లేదని ఒకచోట ఇచ్చేసారు.

హాయిగా సంసారాలు చేసుకోక ఈ టీవీ మీద పడ్డారేంటి జనం అని మాత్రం అనుకుంది భాగ్యలక్ష్మి.

వీళ్ళలా టీవీకి అప్లయి చేస్తున్నారని తెలుసుకుని చలపతి కొలీగొకరొచ్చి నేను కూడా సగం డబ్బిస్తాను. పార్టనర్స్‌గా వుందామా అని అడిగాడు.

ఏడి మొహం మండా! ఇప్పుడయిదు వందలు పడేసి రేపు లక్షలు సంపాదిద్దామనా!

మర్నాడే ఆఖరిరోజు. రాత్రి పదిదాటాక ఇద్దరూ జిరాక్స్ అయివచ్చిన పేపర్లనీ, లెటర్లనీ సెట్లుగా తయారుచేస్తున్నారు బైండింగ్‌కి ఇవ్వడం కోసం. మూడురోజుల్నించీ నిద్రాహారాలు లేక ఇద్దరికీ ఒళ్ళు తూలుతోంది.

"భాగ్యం! ఈ కథచూస్తే ఏదో క్లాస్ కథగావుంది. పేరురావాలంటే మాస్ అప్పీలింగా వుండద్దూ!"

"ఏముందీ, ఆర్టిస్టులు అటెళ్ళగానే డబ్బింగ్‌లో మనిష్టంవచ్చిన బూతు మాటలు చెప్పించేస్తే అలాగా జనానికి వచ్చుతుంది, మేధావులు తిట్టుకుంటూ ఎలాగోలా మన సీరియల్ అందరినోళ్ళలో నానుతుంది."

"వీళ్ళిచ్చిన లెటర్స్ చూస్తే పెద్ద డైరెక్టరూ కెమెరా, మ్యాన్ ఉన్నారు. లక్షలు సంపాదిద్దామని ఉబలాటం కానీ—

మనం లక్షలు ఖర్చుకూడా పెట్టాలేమో! ఎక్కడనించి తెస్తాం?''

''మీకన్నీ అనుమానాలే. స్పాన్సర్ చేసేవాళ్ళుంటారు కదండీ! అంతేకాదు. ఓ రెండు ఎపిసోడ్స్ తీశాక, ఆ డైరెక్టరుని పక్కకి గెంటేసి నేనే డైరెక్టు చేసేస్తాను. ఇక ఆర్టిస్టులకి డబ్బే ఇవ్వక్కరలేదు. అంతా మిగులే మిగులు. అయినా మీరే చెప్పండి, డైరెక్టరు, కెమెరామెన్, ప్రొడక్షన్ మేనేజర్, ఆర్టిస్టులు. వీరి గొప్పేం వుంది! ప్రొడ్యూసర్ నియమించుకుంటేనేగా వీళ్ళకి పని దొరికేది. అన్నీ తెలివిగా చేసుకోవాలి.''

తగలెట్టింది కాకుండా...''

''ఎవరైనా వినేరు'' అంటూ పెళ్ళాం నోరు మూశాడు చలపతి.

''వార్నీ! మనకి తెలిసినవారు ఎంత ముందున్నారో చూడండీ క్యూలో. దొంగ పీనుగులు. ముందు చెప్పనేలేదు.''

ముందు రంగంలోకి చలపతి దూకాడు.

ఎందుకైన మంచిదని భాగ్యలక్ష్మికూడా క్యూలో నిల్చుంది. తొక్కిసలాట ఎక్కువయింది.

''భాగ్యం జాగ్రత్త...''


''ఆ...''

చలపతి కాలు విరిగిందని గమనించకుండానే.

మూడుగంటలయిపోవడంతో అందరికీ కూపన్లు ఇచ్చారు.

మొత్తానికి వారు స్క్రిప్టు సబ్మిట్ చేసేసరికి రాత్రి ఎనిమిదయింది.

బయటపడ్డ భాగ్యం కొంగు చిరిగిపోయింది.







సీరియల్స్ రాసే రైటర్లు ఎలాగూ దొరకరని తెలుసు. కవిత్వాలు వ్రాసే వారి పేర్లలో లోకల్‌వి నోట్‌చేసుకుని ఊరుమీద పడ్డారు ఇద్దరూ. తీరా తిరిగి తిరిగి వాళ్ళిళ్ళు పట్టుకుంటే వారుకూడా టీ.వీ స్క్రిప్టులు తయారుచేస్తున్నారని విని మొహమొహాలు చూసుకున్నారు. ఇక ఉత్తరాల పేజీలోని లోకల్ అడ్రసులుతీశారు.

భార్యకి చాలా విషయాలు తెలుసన్న తృప్తి చలపతిలో.

బైండింగ్ అయిపోయింది.

ఠీవిగా ఆటోలోదిగిన వారికి అక్కడున్న రష్ చూసేసరికి తల తిరిగిపోయింది.

చాంతాడంత క్యూ.

ఏమిటంత మంది!

సినిమావాళ్ళుకూడా చాలామంది వచ్చారుట.

''వీళ్ళకిదేం పోయ్యేకాలం. ఆ ఫీల్డుని

కొద్దిసేపట్లో కుయ్యో మొర్రోమంటూ గుంపులోంచి బయటపడ్డాడు చలపతి.

''ఏవండీ మీరేం కంగారు పడకండి. నేను మ్యానేజ్ చేస్తా!'' ధైర్యం చెప్పింది,

చలపతి కాలు విరిగింది.

''ఏవండీ అటూ చూడండి''

''రండి బాబూ రండి, మీ అదృష్టాన్ని పరీక్షించుకోండి...'' కథలు అమ్మకం ఇంకా ముమ్మరంగా సాగుతోంది టీ.వీ స్టేషన్ గేటుదగ్గర ఊళ్ళో అన్నిచోట్లా అమ్ముకున్నాక మిగిలినవి అమ్ముతున్నారు

''ఏవండీ, ఇంకొటి తీసుకుందామా!''

''మతిపోయిందా! కూపన్ వుంటేనే వీలవుతుంది.''

''నేనేం తక్కువదదాన్ననుకున్నారా? కూపన్ తీసుకుంటున్నప్పుడు రెండు తీసేసుకున్నా ఎందుకయినా మంచిదని.. . అందరూ అన్నేసి పెడుతోంటే మనమేం తీసిపోయామనీ, పర్సు జాగ్రత్త...''

ముందుకు పరిగెత్తిన భార్యని మెచ్చుకోలుగా చూస్తూ తన కాలినొప్పిని కూడా మరచి కుంటుకుంటూ ఆ స్క్రిప్టులు కొంటున్న గుంపులో కలిసిపోయాడు చలపతి.

*